

నార్సింగి మండల కేంద్రంలోని బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



నర్సాపూర్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

# హ్యాపీ క్రిస్మస్

మెదక్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే క్రిస్మస్‌ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. సోమవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నార్సింగి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన ఇండిపెండింట్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని, క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. ప్రపంచంలో అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు బోధనలు మానవాళికి ఎంతో ఆదర్శప్రాయమని ఆమె కొనియాడారు. వివిధ చర్చిల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

-మెదక్ జిల్లా నెట్‌వర్క్, డిసెంబర్ 25



కొల్చారం : రంగంపేటలోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



చేగుంట చర్చిలో పాల్గొన్న భక్తులు



పాపన్నపేట మండలం మిన్‌పూర్‌లో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు



నిజాంపేట : చల్మెడలోని చర్చిలో ప్రార్థన అనంతరం నృత్యాలు చేస్తున్న బాలికలు



వెల్దుర్తి: కుకునూర్ చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు



మెదక్ రూరల్ : తిమ్మక్కపల్లి తండా చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్



పెద్దశంకరంపేటలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్..భక్తులు.



రామాయంపేట : కోమటిపల్లి సీఎస్ఐ చర్చిలో సందేశం వినిపిస్తున్న పాస్టర్

## కాళీమాత ఆలయ నిర్మాణానికి భూమిపూజ

వెల్దుర్తి, డిసెంబర్ 25 : వెల్దుర్తి మండల పరిధిలోని మన్నెవారి జలాల్‌పూర్ గ్రామశివారు వెల్దుర్తి-నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న కాళీమాత ఆలయానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. పలువురు పీఠాధిపతుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణ మధ్య, వందలాది మంది భక్తుల నడుమ కాళీమాత ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించగా, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సకల శుభాలకు అమ్మవారి ఆలయాలు నిలయమని, అటువంటి ఆలయ నిర్మాణాన్ని చేపట్టడం శుభసూచకమన్నారు. అనంతరం నిర్వాహకులను అభినందించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం..

**మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



శేరిపల్లిలో బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చేగుంట, డిసెంబర్ 25 : కార్యకర్తలకు అండగా ఉంటామని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల గంగారామ్ ఇటీవల మృతి చెందాడు. మృతుడికి బీఆర్ఎస్ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ. 2లక్షల బీమా చెక్కును సోమవారం బాధితుడి కుటుంబీకులకు అందజేశారు. ఆమె వెంట మండలాధ్యక్షుడు మైలరాం బాబు, నర్సింగరావు, వార్డు సభ్యులు మ్యాకల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## నేడు కామ్రేడ్ కేవల్‌కిషన్ జాతర

చేగుంట, డిసెంబర్ 25: పీడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ కేవల్‌కిషన్ జాతరను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. కామ్రేడ్ కేవల్‌కిషన్ వర్ధంతి సందర్భంగా చేగుంట మండలం పోలంపల్లి శివారులోని కేవల్ కిషన్ సమాధుల వద్ద జాతరకు ఏర్పాట్లు చేస్తున్నారు.



పోలంపల్లిలో కేవల్‌కిషన్ సమాధులు

కేవల్ కిషన్ మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం తుర్కల మాందాపూర్‌లో 7నవంబర్1922లో జన్మించారు. కేవల్‌కిషన్ సమాధుల వద్ద జాతర కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎకరం అటవీ స్థలంలో కేవల్‌కిషన్ స్మృతి వనానికి కేటాయించింది. నేడు జరిగే కేవల్‌కిషన్ జాతరకు ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ యెన్నెలీ నిర్మలా సత్యం తెలిపారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

రామాయంపేట, డిసెంబర్ 25 : ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బోర్లా శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలను నిర్వహించారు. సంఘం అధ్వర్యంలో నూతనంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పబ్బ సత్యనారాయణను పట్టణ నూతన కమిటీ అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యదర్శిగా పల్లెర్ల రమేశ్, కోశాధికారిగా గుండు సత్యనారాయణ, పీఆర్‌వోగా క్యాసం రాజు, మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఎనిశెట్టి శ్రీవాణి, ప్రధాన కార్యదర్శిగా లావణ్య, కోశాధికారిగా గుండు శామల, కొండూరి మౌనిక ఎన్నికయ్యారు. వాసవి మాత ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షుడిగా గుండు సత్యనారాయణ, కార్యదర్శిగా ఎనిశెట్టి అశోక్, కోశాధికారిగా ఎర్రం శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు మండల కమిటీ సభ్యులు, అధ్యక్షుడు సూదం మల్లేశం, కాముని శంకరయ్య, మురికి రవీందర్, తోట కిరణ్, కోవ్వూరి లక్ష్మణ్, చంద్రశేఖర్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు రాజకీయంగా సత్తా చాటాలన్నారు.

## డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితుల అరెస్టు

మెదక్ అర్బన్, డిసెంబర్ 25: అల్ప్రాజోలమ్ సరఫరా చేస్తున్న ఐదుగురి వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మెదక్ పట్టణ సీఐ వెంకటేశం సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్‌లో భూమా విఠల్ గౌడ్, సందిల కృష్ణ అల్ప్రాజోలమ్ సరఫరా చేస్తున్నరనే సమాచారం మేరకు నిఘా పెట్టిన పోలీసులు ఇద్దరితో పాటు డ్రగ్ పెడిలర్స్ అయిన మరో ముగ్గురు చిన్నశేరి శంకర్‌గౌడ్, లింగాల రాజాగౌడ్, తడ్కల్ సాయిబాబాగౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి నాలుగు కేజీల అల్ప్రాజోలమ్, ఒక ఆల్టో 800 కారు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసిట్లు సీఐ తెలిపారు.